# అక్కా ఒప్పుకో.....

"నీ కోరిక విచిత్రంగా ఉంది వైదేహి! ఓ పక్క సంతోషం, మరో పక్క భయమూ రెండూ కలుగుతున్నాయి నాలో! కానీ..." ఆగిపోయాడు నాగార్జున.

"కాదు బావా! నేనేదో ఆవేశంతోనో, కామం కళ్లు కప్పో నేనీ నిర్ణయానికి రాలేదు. ఆర్నెల్లయింది ఈ ఆలోచన నాలో కలిగి" నాగార్జున కళ్ళలోకి చూసింది వైదేహి.

"నేనే ఎందుకు వైదేహి? నీకేం కన్ను వంకరా... కాలు వంకరా? సంబంధాలు మామయ్య చూస్తూనే ఉన్నాడు గదా! ఏదో ఒక సంబంధం కుదిరిపోతుంది. పెళ్ళి చేసుకో... హాయిగా నీ స్వంత జీవితంలోకి అడుగుపెట్టు."

"లేదు బావా! మరో మనిషి ఆలోచన లేదు నా మనసులో! ఆ ఊహ వస్తేనే శరీరం భయంతో వణికి పోతుంది.

"నన్ను ఇబ్బందుల్లో పడేస్తున్నావు వైదేహి! ఈ విషయం మీ అక్కతో చెబితే ఏమంటుందో ఊహించు" వైదేహిని చూశాడు నాగార్జున.

మూడేళ్ళయింది వైదేహి అక్క పద్మతో నాగార్జున పెళ్ళై. అయితే ఆ పెళ్ళి పెద్దల సమక్షంలో కాలేదు. అదే ఇద్దరి ఇళ్ళల్లో కల్లోలం రేపింది. నాగార్జున ఇంటితో సంబంధం తెగతెంపులు చేసుకున్నాడు.

పద్మ తల్లి దండ్రులతో నాగార్జున తల్లిదండ్రులు తీవ్రంగా వాగ్వివాదాలు పెట్టుకున్నారు. తిట్టుకున్నారు. దాంతో పద్మ తల్లి జయ మంచాన పడింది. సంవత్సరం తిరిగేసరికి ఆమె చనిపోయింది. దాంతో బంధువర్గమంతా నాగార్జునను దుమ్మెత్తిపోసింది. నాగార్జునను దాదాపు కులం నుండి వెలి వేసినంత పని చేసింది. బాగా కృంగిపోయాడు నాగార్జున. తన వల్లే ఓ కుటుంబం విచ్ఛిన్నమైందని బాధపడ్డాడు. తన మూలంగానే అత్తయ్య చనిపోయింది. తాను ఇంటికి దూరమయ్యాడు.

అంతలోనే మళ్లీ ఈ చిక్కొకటి. పెద్దమ్మాయిని చేసుకొని అత్తను చంపాడు. ఇప్పుడు రెండో ఆమెను చేసుకొని మామను చంపుతాడు అని ఎవరో అన్నట్లనిపించింది నాగార్జునకు. మరోవైపు వైదేహి బెదిరింపు. "నీవు చేసుకోనని ఒక్కమాట చెప్పు. నేను ఈ లోక నుండి సెలవు తీసుకుంటాను. నీకు బాధలు తప్పుతాయి. మా నాన్నకి నా పెళ్ళి ఖర్చులు మిగిలిపోతాయి."

నాగార్జున తన బాధలు ఎవరితో చెప్పుకోవాలో అర్థం కాలేదు.

"ఇదిగో! ఈ వేడి వేడి టీ తాగు. మనసు ఫ్రెష్ అవుతుంది!' అంటూ నవ్వుతూ టీ కప్పు అందించింది వైదేహి.

"ఎందుకూ? తాగి మళ్ళీ ఆలోచన చేయడానికా?"

"ఏదో ఒక జవాబు కావాలి గదా నాకు!" నవ్వింది వైదేహి.

"నీకు నవ్వులాటగా ఉందా వైదేహి?"

"లేదు బావా! జీవితంలో మిగిలిన కొద్ది కాలాన్నైనా సంతోషంతో గడపాలని ఉంది."

"అలా మాట్లాడకు వైదేహి. నీవు నవ్వుతుంటే నా హృదయం ఆక్రోశిస్తోంది. మింగమంటే కప్పకు కోపం. వద్దంటే పాముకు కోపం అన్నట్లుగా ఉంది నా పరిస్థితి" బాధగా చూశాడు నాగార్జున.

"ఒక్క విషయం చెప్పుబావా! నేనంటే నీకు ఇష్టమా కాదా?" నాగార్జున ముఖంలోకి చూసింది వైదేహి.

"నా భార్య చెల్లెలివి. మరదలివి. ఇష్టం లేకుండా ఎలా ఉంటుంది చెప్పు? పైగా నీకు సాహిత్యంలో కాస్తో కూస్తో ప్రవేశముంది. నేనో చిన్న రచయితను. నేను రాసిన కథలను, గేయాలను చూసి బాగున్నాయో లేవో చెబుతాను. నాకు ప్రథమ పాఠకురాలివి. నీవు బాగున్నవి అన్న నా కథలన్నీ పాఠకులకు నచ్చాయి. నిజంగా నన్నో మంచి రచయితగా మార్చగలుగుతున్న వ్యక్తిగా నీ మీద నాకు అభిమానం, ప్రేమ హృదయం నిండా ఉన్నాయి..." అభిమానంగాచూశాడు నాగార్జున వైదేహిని.

"ముందు ముందు మరింత తోడుగా ఉంటాను. నీ నీడలో నన్ను ఉండనివ్వు!" నవ్వింది వైదేహి.

"అక్కడే నన్ను ఇరకాటంలో పెట్టేస్తున్నావు వైదేహి!" ఇబ్బంది పడిపోయాడు నాగార్జున.

"నన్ను చేసుకుంటే నీకు నష్టమా బావా?"

"నాకు నష్టం కాదు. మీ వాళ్లకు కష్టం. ఇప్పటికీ మీ అక్కను చేసుకొని మీ అమ్మను చంపానని నన్ను నిందిస్తున్నారు. ఇప్పుడు నిన్ను చేసుకుంటే మామయ్య ఏమవుతాడో ఊహించు. ఆయన ఇప్పటికే భార్య చనిపోయిన బాధలో ఉన్నాడు. ఇప్పుడు మన మీ పని చేస్తే... ఆయనకేమైనా అయితే... అప్పుడు నిజంగా నన్ను ప్రాణాలతో ఉంచరు. నీకు తెలుసుగా అన్ని విషయాలు!"

"తెలుసు బావా! అన్నీ తెలిసే నా నిర్ణయాన్ని మరింత ధృఢ పరుచుకున్నాను. నీకో విషయం చెప్పనా??"

"ఏమిటది" అన్నట్లు చూశాడు నాగార్జున వైదేహి మొహంలోకి.

"నాన్న మళ్ళీ పెళ్ళి చేసుకోబోతున్నాడు!"

పక్కనే బాంబు పేలినట్లు అదిరిపోయాడు నాగార్జున.

"హమ్మయ్య మళ్ళీ పెళ్ళి చేసుకోబోతున్నాడా?" ఆశ్చర్యంగా నోరు తెరిచాడు నాగార్జున.

"అవును బావా! అన్నీ జరిగిపోతున్నాయి. పెదనాన్నలు పిల్లను చూశారు. నా పెళ్ళి కుదిరాక, పెళ్ళికి వారం పదిరోజుల ముందు ఏదో ఒక దేవస్థానంలో గుట్టుగా పెళ్ళి జరిగిపోవాలని వాళ్ళంతా ప్లాను వేశారు."

"నలభై అయిదేళ్ళ వయసులో మామయ్యకు మళ్లీ పెళ్ళా? అత్తయ్య చనిపోయి ఆరు నెలలైనా కాలేదు. అప్పుడే పెళ్ళి సంబరంలో మునిగిపోతున్నాడా మామయ్య?"

"అవును బావా! మన ఇంట్లో నాన్న పెళ్ళి గురించి మాట్లాడరు. పెదనాన్నల ఇళ్ళల్లోనే తతంగాలన్నీ నడుస్తున్నాయి. అమ్మ స్థానంలో మరో మనిషి వస్తే ఆమెను మేమెలా చూడాలి బావా? మేము చిన్న పిల్లలమైనా కాము. అమ్మ

భూర్గుల శ్రీనాథశర్మ

మమ్మల్ని గుండెల్లో పెట్టుకుని పెంచింది. మా గుండెల్లో అమ్మ ఇంకా జీవించే ఉంది బావా. ఆమెను ఎలా తొలిగించేస్తాం చెప్పు...'' అంటూ పెద్దగా ఏడ్చే సింది వైదేహి.

వైదేహిని అక్కున చేర్చుకుని అనునయించా డు నాగార్జున. ''మీ జీవితాలు ఇలా మారిపోతాయ ని తెలిస్తే నేను పద్మను పెళ్ళిచేసుకునే వాడినే కాదు వైదేహి. మీ సంతోషాలను, సుఖాలను నేనే వైదేహి... నేనే మట్టుపెట్టాను. ఈ ఇంటి జ్యోతి ని నేనే ఆర్పేశాను...''

తక్కున నాగార్జున నోరు మూసింది వైదేహి.

''అలా మాట్లాడకు బావా! నీవేమీ చేయలేదు మా తలరాతలు ఆ భగవంతుడు ఇలా రాసిపెట్టా డు. అంతే! వాణీ చెంగుతో కళ్ళు తుడుచుకుని వైదేహి.

''బావా! ఒక్క నిజం చెప్పనా!'' అంది ఆర్ద్రత నిండిన కంఠంతో—

''చెప్పు వైదేహి!''



''అక్కను చేసుకొని నీవు మీ ఇంటికి దూరమ య్యావు. నీ వాళ్ళంటూ లేని నీ జీవితం మహా సముద్రంలో కదిలే ఒంటరి నావ లాంటిది. అమ్మ అనిపోయాక నీ జీవితం మరింత భయంకరమైపో యింది. ఇటు తల్లిదండ్రులకు, అటు బంధు వర్గా నికి దూరమైన జీవితంలో నీవు ఒక్కడివి ఎంతని

పోరాడగలుగుతావు బావా! నాకు పెళ్ళి చేసి మరో ఇంటికి పంపేస్తే ఈ ఇంట్లో నిన్ను ఆదరించే వాళ్ళెవరున్నారు బావా! తమ్ముడు, చెల్లికి ఇవన్నీ ఏం తెలుసు? నాన్నకు నీవంటే ప్రేమ కన్నా కోపమే ఎక్కువ. రేపు నాన్న తెచ్చే మరో భార్య నిన్ను అమ్మలా ఎందుకు ఆదరిస్తుంది చెప్పు. ఇక ముందు నీవు ఎవరి ప్రేమకూ నోచుకోవు బావా. నీవు ఒంటరి వాడివై పోతావు. జీవితాంతం నీలో నీవు కుమిలిపోతావు. అందుకే బావా నేనీ నిర్ణయం తీసుకున్నది. నీకు తోడుగా నీ బాధల్లో, సుఖాల్లో పాలుపంచుకుంటే నీ జీవితంలో కొంత ఉపశమన మైనా కలిగించిన దాన్ని అవుతాను బావా. నీవు మంచి కథలు రాస్తావు. నిన్నో గొప్ప రచయితను చేయాలని ఉంది బావా. సమాజంలో నిన్నొక ఉన్న స్థానంలో నిలబెట్టి నీకు సంతోషాన్ని, సుఖాన్నీ అందించాలనే బావా నా జీవితాన్ని నీకు అంకితం చేయాలనుకుంటుంది. నా కోరికను కాదనకు బావా. నన్ను నీ ఎదలో దాచుకో, నీ హృదయంలో అక్కతోపాటూ నాకూ కొంచెం స్థానాన్ని ఇవ్వు బావా.''

ఏడ్చేశాడు నాగార్జున. వైదేహి మాటలకి హృదయం ద్రవించింది. భారంగా నిట్టూర్పు విడిచి.

''నీవెప్పుడూ నా హృదయంలో పదిలంగా ఉంటావు వైదేహి. నాలాంటి ఒక మామూలు మనిషి కోసం జీవితాన్ని త్యాగం చేయడానికి సిద్ధమైన నీవు మహామనిషివి వైదేహి. నీ త్యాగాన్ని నేను అందుకునే స్థితిలో ఉన్నానా? నేను దానికి అర్హుడినేనా?''

''పెద్ద పెద్ద మాటలు మాట్లాడకు బావా. వాటికి అర్థాలు నాకు తెలియవు.''

దీర్ఘమైన ఆలోచనల్లో మునిగిపోయాడు నాగార్జున.

''నిర్ణయం నీదే బావా! బాగా ఆలోచించు!'' నవ్వుతూ వెళ్ళిపోయింది వైదేహి.

★ ★ ★

''జీవితంలో ఆటుపోటులు వస్తుంటాయని అంటారు. నీకు తెలుసా పద్మా?'' భార్యను అడిగాడు నాగార్జున.

భర్త మొహంలోకి ఆశ్చర్యగా, అనుమానంగా చూసింది పద్మ.

''ఒక రచయితగా నాతో మాట్లాడకండి. నా భర్తగా మాట్లాడండి!'' అంది.

''అలాగే. ఓ కథ చెప్పనా?'' ఉత్సాహంగా అడిగాడు.

కథలంటే పద్మకు బలే ఇష్టం. ''చెప్పండి. కట్టుకథలు కాదు సుమా!'' అంది నవ్వుతూ.

''కాదు... కాదు... నిజం కథలే!'' నవ్వాడు నాగార్జున.

''ఒక పెళ్ళితో ఓ కుటుంబంలో కలతలు ఏర్పడ్డాయి. వాటిని మాన్పే ప్రయత్నాలు ఎన్నో జరిగాయి. అయినా నివురుగప్పిన నిప్పులా ఉండిపోయాయి. ప్రశాంతంగా జీవితం కొనసాగిస్తున్న ఆ భార్యాభర్తల జీవితాల్లోకి ఓ అమ్మాయి ప్రవేశించింది. పులి తరిమిన లేడి పరిస్థితి ఎలా ఉంటుందో సరిగ్గా అలాంటి పరిస్థితుల్లో ఉంది ఆ అమ్మాయి పరిస్థితి. ఆమెను రక్షించాలా? వద్దా?

''రక్షించాలి!'' తక్కువ సమాధానం చెప్పింది పద్మ.

''రక్షించాలంటే ఆమెను తమ ఇంట్లోనే ఉంచుకోవాలి. ఉంచుకుంటే... ఆ అమ్మాయి వయసులో ఉంది. తన భర్త ఆమెను ఏమైనా చేస్తాడేమో అని అతని భార్యకు అనుమానం. కాదని పొమ్మంటే ఆ అమ్మాయి గతి ఏమవుతోందో? అయితే ఆశ్చర్యమేమిటో తెలుసా? ఆ అమ్మాయి అతని భార్యకు చెల్లెలు!''

''ఓహో! భలే నిక్కే వచ్చేసిందే! ఇంతకీ ఆ అమ్మాయికి తల్లిదండ్రులు లేరా?''

''ఉన్నారు. వాళ్ళే కదా ఆమెను పులుల్లా తరుముతున్నారు.''

''ఎందుకు?'' ఆశ్చర్యంగా అడిగింది పద్మ.

''ఎందుకంటే... ఆమెకు ఇష్టం లేని పెళ్ళి చేయబోతున్నారు. ఆమె కోరికలకు మంగళం పాడబోతున్నారు.''

ఆమె ఎవరినైనా ప్రేమించిందా?

''ఆ''

''ఎవర్ని?''

''తన బావనే!''

ఆశ్చర్యంగా నోరు తెరిచింది పద్మ.

''అదెలా జరుగుతుందండి. పెళ్ళైన మగాణ్ణి పట్టుకుని నన్ను పెళ్ళిచేసుకో అంటే ఎలా?''

''అతడూ అదే అనుకున్నాడు. కాని ఆ అమ్మాయి దృష్టిలో అతనొక్కడే అన్ని కష్టాలను తీర్చే వ్యక్తి. పైగా అతని ఒంటరి జీవితంలో తను పాలుపంచుకొని అతణ్ణి సుఖపెట్టాలని అనుకుంటోంది.''

''అతనికి భార్య ఉంది కదా?''

''ఉంది. అయితే అతనికి అతని బంధువర్గమంతా దూరమైంది. భవిష్యత్తు ఎలా ఉంటుందో తాను అతణ్ణి చేసుకుంటే అక్కకు సాయపడొచ్చనుకుంది.''

''విచిత్రంగా ఉందండీ ఆ అమ్మాయి ఆలోచన!''

''ఒకరకంగా చూస్తే విచిత్రంగానే కనబడుతోంది. మరోవైపు చూస్తే ఆమె ఆలోచన సరైనదేమో అనిపిస్తోంది.

''ఎలా?''

''అతనికా ఆదుకునే బంధువులు లేరు. ఎంత స్నేహితులున్నా బంధువర్గం లేకుంటే ఎలా? తామూ అతని జీవితంలో భాగమై ఆ కుటుంబాన్ని ఆదుకోవాలనుకుంది. మరో షరతు కూడా ఉంది తెలుసా?''

''అదేమిటి?''



## రేఖ సక్సెస్ అవుతుందా

ఇటీవల సెక్సీ బాంబ్ మడొన్నా 'సెక్స్' అనే ఒక పుస్తకాన్ని పబ్లిష్ చేసింది. అందులో తన నగ్న– అర్ధనగ్న ఫోటోలు వున్నాయి. ఆ పుస్తకం దేశం మొత్తం సంచలనం సృష్టించింది. మన హిందీ హీరోయిన్ రేఖ కూడా తన జీవితానికి సంబంధించి కొన్ని అంశాలతో పాటు తన ఫోటోలు (నగ్న ఫోటలు మాత్రం కావు) కూడా ప్రచురిస్తోందని ఒక వార్త వచ్చింది.

సినిమాల్లో ఛాన్స్ రాకపోతే ఈ విధంగా తను డబ్బు సంపాదించాలని ప్రయత్నిస్తోంది. ఎంత వరకు సక్సెస్ అవుతుందో– ఏమో?

**సుఖం**

స్నేహితునితో శ్రీహరి ''ఒరేయ్! నేను ఇరవైయేళ్ళ క్రితం పెళ్ళి చేసుకున్నానా? అప్పటి నుంచీ ప్రశాంతంగా... సుఖంగా వున్నాను. కానీ, నా దురదృష్టం. నిన్ననే నా భార్య పుట్టింటి నుంచీ ఇరవై యేళ్ళ తర్వాత వచ్చింది'' అన్నాడు తెగ బాధపడిపోతూ.

— ఎస్. సావిత్రీమోహనహరి.

"తవకు పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ వేయించమంది. ఎందుకంటే భవిష్యత్తులో తవకు పిల్లలు పుడితే అక్క పిల్లలు, తవ పిల్లలు అన్న స్వార్థం పెరుగుతుంది అక్క పిల్లలే తవ పిల్లలుగా చూసుకోవాలనుకుంది."

"గొప్ప త్యాగమండీ అది. స్త్రీకి మాతృత్వమే కదండీ జీవితంలో గొప్ప తృప్తినిచ్చేది."

"అంత త్యాగానికి సిద్ధమైందంటే ఆ అమ్మాయి గొప్ప మనసు ఉన్నదే కదా?"

"అందులో సందేహమే లేదు!" నిక్కచ్చిగా జవాబిచ్చింది పద్మ.

"మరి అలాంటి అమ్మాయిని చేసుకుంటే అక్కకు కోపం, అసూయ ఏర్పడతాయంటావా?"

"కోపం, అసూయ లేకున్నా మరో స్త్రీని, ఆమె తన సొంత చెల్లెలే అయినా ఒప్పుకోదండి ఆడది. తన భర్తతో తానే అల్లుకుపోవాలని అనుకుంటుంది.

నాగార్జున మనసులో భార్య మాటలకు అర్థాలను వెదుక్కున్నాడు.

రేపు వైదేహి గురించి ఇదే అభిప్రాయాన్ని చెబుతుందేమో! అనుకున్నాడు.

"కాని పాపం. ఆ అమ్మాయి పరిస్థితులను అర్థం చేసుకొని మనసు మార్చుకుంటే... ముగ్గురూ కలసి జీవించలేరా?"

"తన భర్తకు మరో భార్యను ఎలా కట్టబెడుతుందండీ ఓ ఆడది?"

"ఆమె ఎవరో కాదు కదా? తన స్వంత చెల్లెలే కదా?"

"చెల్లెలైనా ఒప్పుకోదండీ ఆడది:"

"సరేలే! ఆ కథ మనకెందుకు గానీ! నాకు భోజనమేదైనా పెట్టేదుందా లేదా?"

"పెడతాను గానీ! మీ కథ ఏమయిందో చెప్పండి!" ఆతృతగా అడిగింది పద్మ.

"ఏమవుతుంది. అతడికి ఇష్టమే ఆ అమ్మాయిని చేసుకోవడం. కాని అతని భార్య ఒప్పుకోలేదు కదా! చివరికి నేను చేసుకోలేను అని ఆ అమ్మాయితో చెప్పేశాడు. అంతే ఆ అమ్మాయి మర్నాడు ఉదయానికల్లా బావిలో శవమై తేలింది!"

"ఆ" అంటూ కూలబడిపోయింది పద్మ.

నాగార్జున గభాలున లేచి భార్యను లేపి ఒడిలో చేర్చుకున్నాడు. ఆమె మొహం వత్తుతూ అడిగాడు.

"ఏమైంది పద్మా! అలా పడిపోయావు?"

"పాపం ఆ అమ్మాయిని అనవసరంగా చంపేశారండీ!" బాధగా అంది పద్మ.

"మరేం చేయమంటావు. భార్య ఒప్పుకోకపోతే అతనేం చేస్తాడు."

"ఏదో ఆవేశంలో ఆమె అలా అని ఉంటుంది. నచ్చచెబితే పోయేది"

"నిజంగానా?" ఆశ్చర్య పోయాడు నాగార్జున.

"ఏమండీ! ఎంత ఆడదైనా సాటి ఆడదాన్ని అలా చంపుకుంటుందా చెప్పండి. ఆ అమ్మాయి తన చెల్లెలే కదా? సర్లే. తన సుఖాన్ని లాక్కుంటుందా? తనలాగే ఉండిపోతుంది అని సరిపెట్టుకునేది."

"ఇది నీవు హృదయ పూర్వకంగా చెబుతున్నావా పద్మా?"

"మీకు అనుమాన మెందుకొచ్చింది?"

"ఊరికే అడిగానులే!" అంటూ మాట మార్చేశాడు నాగార్జున.

"మీరు నిన్న చెప్పిన కథ వైదేహి గురించన్న మాట! భలే చెప్పారండీ కథ."

"సారీ పద్మా! వైదేహి గురించి నేరుగా చెబితే నీవు అపార్థం చేసుకుంటావని అనుకున్నాను. అయినా మరో పెళ్ళి చేసుకుంటానని నీతో ఎలా చెప్పమంటావు చెప్పు?"

"వైదేహి కథ నాకు తెలియదా చెప్పండీ! మన పెళ్ళయిన మూడేళ్ళ నుండీ నేను చూస్తూనే ఉన్నాను. నిజానికి నా స్థానంలో అదే ఉండాల్సింది. మీ వ్యక్తిత్వానికి సరిగ్గా సరిపోతుంది అది. ఏమైతేనేం మీకు రెండో భార్యగా దానిని ఆహ్వానించడానికి నేను సిద్ధంగా ఉన్నా సమాజం ఏమనుకుంటుందో ఊహించారా?"

"ఒక రచయితగా ఎన్నో కోణాల్లో ఆలోచించాను పద్మా. కానీ నాకు తృప్తిని, రక్షణను ఇచ్చేది నీ నిర్ణయమే. ఇద్దరు భార్యలను చేసుకున్నవాళ్ళు సమాజం ఎంతమంది లేరూ? మనం ఎవర్నీ మోసం, దగా చేయడం లేదు కదా? సమాజమంటే మనమే కాదూ?"

"మీ మీద మీకు విశ్వాసం ఉంటే చాలు. వైదేహి మీకు భార్యగా మారినా నాకు సవతి కాదు. చెల్లెలే అవుతుంది. అది అంత త్యాగం చేయడానికి నిశ్చయించుకున్నప్పుడు నేనీ మాత్రం త్యాగం చేయడంలో తప్పేమీ లేదు కదా? కాని నాన్న ఏమంటాడో?

"నీవు ఒప్పుకుంటే చాలు పద్మా.అందరూ ఒప్పుకున్నట్లే!

★ ★ ★

అక్క ఇంట్లోకి తాను అరభాగం పంచుకుంటూ అడుగు పెడుతున్న వైదేహిని మంగళహారతులతో ఆహ్వానించింది పద్మా.

"అక్కా. కొడిగట్టుబోతున్న నా జీవితానికి ఆశను నింపుతున్న నీవు నిజంగా దేవతవే!" అంటూ అక్కను వాటేసుకుంది వైదేహి.

"అక్కా చెల్లెళ్ళు సవతుల్లా కాకుండా అక్కా చెల్లెళ్ళులా జీవితాంతం ఉంటూ నాకు ఆనందాన్ని అందిస్తే అదే పదివేలు!" అనుకున్నాడు నాగార్జున మనసులో.



## తండ్రితో పోట్లాడింది రవీనా

రవీనాటాండన్ ఇల్లు వదిలి వెళ్ళిపోయిందట. ప్రఖ్యాత రచయిత్రి హనీఇరానీ ఇంట్లో వుంటుందట. కారణం? రవీనా తండ్రి సినిమాల్లో సెక్సీ పోజ్‌లు ఇష్టపడడు. కూతురేమో సెక్సీ పోజ్‌లు ఇస్తేనే సినిమా పరిశ్రమలో నిలవగలరని నమ్ముతోంది. ఈ మాట మీద తండ్రితో పోట్లాడి ఇల్లు వదిలేసిందట రవీనా టాండన్.

మోడవ్‌: రవీనా గారి శృంగార దృశాలు ఇపుడు మనం చూడవచ్చు అన్నమాట.

### సినిమా

సింహాచలం: ఏమిటి సిన్మాకెళుతున్నట్లుంది. టెంత్ పాసయ్యావా! ఏరా రాముా?

రాముా: లేదు. ఫేయిలయ్యాను! మనసు బాగో లేక సిన్మాకెలుతున్నాను.

— డా: ఆర్. విజయకుమార్, రెడ్డిపాలెం.